

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 12 అక్టోబర్ 2023 పేజీలు:6


## 7లక్షల 30వేల నగదు పట్టివేత



**అనంతగిరి అక్టోబర్ 11 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేయడంతో రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎన్నికల వాతావరణం మొదలైంది నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళినీ పకడ్బందీగా అమలు చేసేందుకు హోం శాఖ పోలీస్ శాఖ మరోవైపు అధికార యంత్రాంగం నిఘా పెంచింది బుధవారం అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మరలో టి ఎస్ 08 ఈ ఎ 7402 అనే వాహనంలో హుజుర్ నగర్ మండలం కరకాయలగూడెం గ్రామానికి చెందిన చింతకుంట్ల కోటేశ్వర్ రావు అనే వ్యక్తి సుమారు 7 లక్షల 30 వేలు తీసుకు వెళుతుండగా అనంతగిరి ఎస్ ఐ అనిల్ రెడ్డి పట్టుబడి చేసి కేసు నమోదు చేశారు అనంతరం సీజ్ చేసిన నగదు ను ఫ్లయింగ్ స్క్వాడ్ అందజేశమని తెలిపారు

# లెక్క చూపకపోతే... చిక్కులే...!

### నిరంతర నిఘా.... తనిఖీలు షురూ

- ఎన్నికల కోడ్ నేపథ్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 9 చెక్ పోస్టులు
- నగదు పట్టుబడితే..... ఒప్పద్ద పత్రాలు, రసీదులు తప్పని సరి
- ఇప్పటికే పలుప్రాంతాలలో రూ. 1.05 కోట్లకుపైగా పట్టివేత
- పేట జిల్లా వ్యాప్తంగా మరిన్ని తనిఖీ కేంద్రాలు పెరిగే అవకాశం





**అసెంబ్లీ ఎన్నిక షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈసీ ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల సంఘం(ఈసీ) ఆదేశాల మేరకు నిబంధనలు పక్కగా అమలు చేయడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. అక్రమ మద్యం, నగదు, వివిధ ప్రాంతాలకు చేరకుండా పోలీసులు గట్టి చర్యలు చేపడుతున్నారు. అనుమానస్పదంగా తిరుగుతున్న వాహానాలను పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ చెక్ పోస్టులను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రూ. 1.05 కోట్లు పట్టుకోవడం జరిగింది.**

**సూర్యాపేట అక్టోబర్ 11 మనం ప్రతినిధిః** అసెంబ్లీ ఎన్నిక షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈసీ ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశాల మేరకు నిబంధనలు పక్కగా అమలు చేయడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. అక్రమ మద్యం, నగదు, వివిధ ప్రాంతాలకు చేరకుండా పోలీసులు గట్టి చర్యలు చేపడుతున్నారు. అనుమానస్పదంగా తిరుగుతున్న వాహానాలను మిగతా 2లో...

## కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ సమర్ధవంతంగా పనిచేస్తుంది

- మోడీ హాయంలోనే దేశంలో శాంతి భద్రతలు బాగున్నాయి
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి
- రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం అయింది
- విలేకరుల సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శోభ కర్లందాజె

**నల్గొండ అక్టోబర్ 11( మనం ప్రతినిధి)** కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ సమర్థవంతంగా పనిచేస్తుందని కేంద్ర




వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శోభ కరంధలాజే అన్నారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతదేశం కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో వికాసం వైపు ప్రయాణిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం హాయంలో శాంతిభద్రతలు దేశంలో బాగున్నాయి అన్నారు. దేశంలో రైతుల పరిస్థితి కూడా చాలా మెరుగ్గా ఉందని కిసాన్ సమృద్ధి యోజన ద్వారా 2.40 లక్షల కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో వేయడం జరిగింది అన్నారు. తెలంగాణ రైతుల అకౌంట్లో 41 లక్షలు రూపాయలు ఈ పథకం ద్వారా వేయడం ...**మిగతా 2లో...**

### క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి 2లో

---

### బ్యాంక్ లావాదేవిలను నిరంతరం పర్యవేక్షించాలి

– సూర్యాపేట కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ 3లో

## అత్యాశకు పోయి మోసపోవద్దుఃఎస్పీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

**సూర్యాపేట అక్టోబర్ 11 మనం ప్రతినిధిః** ప్రజలు అత్యాశకు పోయి మోసపోకూడదని, సులభరీతిలో డబ్బు సంపాధించడమనేది కష్టమని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాయంలో నకిలీ బంగారాన్ని అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేసి విచారణ అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మహారాష్ట్రకు చెందిన ధరంచంద్ కన్నయ్యలాల్ సోలంకి, గుజరాత్‌కు చెందిన నారాయణలు ఖమ్మం జిల్లా ఏదులాపురం లో నివాసం ఉంటు అక్కడ ఈ ఇద్దరు నిందితులు కలిసి బ్యాగుల వ్యాపారం చేస్తు జీవిస్తుండేవారని, ఈ క్రమంలో తెలంగాణలోని పలు ప్రాంతాలలో సంచరిస్తు తాము మహారాష్ట్రకు చెందిన వారమని, రోడ్డు తవ్వకాలలో భాగంగా తమకు పురాతన నాణేలు, బంగారు గొలుసులు దొరికాయని చెబుతూ ప్రజలను మోసం చేస్తుంటారని, ఈనేపథ్యంలోనే ఖమ్మంలోని కాల్వ ఒడ్డు సమీపంలో ఓ చికెన్ సెంటర్ నడుపుకునే మహిళతో పరిచయం పెంచుకుని తమ వద్దనున్న పురాతన వస్తువులు సూమారు 2 కిలోలు ఉంటాయని నమ్మబలికి, ఈ ఆభరాణాలతో వెళితే చెక్ పోస్టుల వద్ద ఇబ్బందులు తలెత్తుత్తాయని, కనుక అతి తక్కువ ధరకు విక్రయించాలనిఅనుకుంటున్నట్లు చెబుతూనే, ఈ విషయాన్ని ఎవరికి చెప్పకూడదంటు పిల్లలపై ఒట్టు వేయించుకున్నారు.మొదటిగా అసలు బంగారం ఇచ్చి పరిశీలించుకోమ్మని చెప్పడంతో, బాధితురాలు నిజమైన బంగారు ఆభరణాలేనని నిర్థారించుకుని, మిగిలిన బంగారు అభరాణాలకు రూ. 2 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. సెప్టెంబర్ 22 తేదీన ఉదయం సమయంలో ఖమ్మం నుండి సూర్యాపేటకు రమ్మని చెప్పి అక్కడే రహస్య ప్రాంతానికి తీసుకువెళ్లి 9 తులాల బంగారు అభరణాలు, రూ. 1లక్ష రోక్కం తీసుకుని నిందితుని దగ్గర ఉన్న ...**మిగతా 2లో...**

c m y k

# లెక్క చూపకపోతే....చిక్కులే....!

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలిస్తు న్నారు. ఈ నేపథ్యంలో పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ చెక్ పోస్టులను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాల్లోని సరిహద్దులై న చిమిర్యాల, మఠంపల్లి, బుగ్గమాధారం, పులిచింతల, మహాంకాళి గుడెం, రామపురం, దొండ పాడు గ్రామాలలో ప్రత్యేక నిఘా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా మోతె, మద్దిరాల, తుంగతుర్తి, సూర్యాపేట రూరల్, తిరుమలగిరి ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులతో పాటు జిల్లాలోని ప్రధాన కూడళ్లలో నిత్యం తనిఖీలను ముమ్మరం చేసింది. జిల్లా వ్యాప్తంగా మరిన్ని తనిఖీ కేంద్రాలు పెరిగే అవకాశం ఉందని పోలీస్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రస్తుత తరుణంలో నగదు చెలామణి పెరిగింది. ఒకప్పటితో పోల్చితే వివిధ సందర్భాలలో రూ. లక్షల కోట్లతో పలు రకాల అవసరాల నిమిత్తం సంపన్న కుటుంబాలు, వ్యాపారులు, ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రత్యేక సందర్భాలలో సాధారణ మధ్యతరగతి కుటుంబాలు నగదు వివిధ రకాల అవసరాలకు వినియోగిస్తుంటారు. ఎన్నికలు అమలులోకి వచ్చిన దృష్ట్యా మునపటి మాదిరిగా తేలిగ్గా తీసుకెళ్లలేరనే విషయాన్ని గుర్తించాలి. లేదంటే చిక్కులను కొనితెచ్చుకునే అవసరం ఎంతైనా ఉంది.



**నగదు పట్టుబడితే రసీదు, పత్రాలు తప్పనిసరి**

రూ.50 వేలకు పైగా నగదు వెంట తీసుకుని వెళితే కచ్చితంగా రసీదు, సంబంధిత పత్రాలు కలిగి ఉండాలి. లేకపోతే అట్టి నగదును సీజ్ చేస్తారు. రూ. 10 లక్షలకు పైగా పట్టుబడితే పరిధిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమాచారం అందజేస్తారు. ఆధాయపన్ను శాఖకు విషయం చేరుతుంది. సరైన పత్రాలు, రసీదు లేకపోతే నగదు తిరిగి పొందాలంటే చాలా ఇబ్బందులను ఎదుర్కోనాల్సి వస్తుంది. అదేవిధంగా భూముల క్రయ విక్రయాల సమయంలో భారీగా నగదు మారుతున్న రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు లావాదేవిల పత్రాలు రిజిస్ట్రేషన్ ఒప్పంద పత్రాలను చూపించాల్సి ఉంటుంది.

**ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రూ. 1.05 కోట్లు పట్టివేత**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఇప్పటికే మేళ్ల చెరువు రూ. 15 లక్షలు, ఆత్మకూర్ రూ. 1.80 లక్షలు, పెన్‌పహడ్ రూ. 1 లక్ష, చివ్వెంల రూ. 8.25 లక్షలు, కోదాడ పరిధిలోని రాంపుర్ చెక్ పోస్ట్ రూ. 2 లక్షలు, చిలుకూరు రూ. 45 లక్షలు, అనంతగిరి రూ. 7.30 లక్షలు, మఠంపల్లి రూ. 1.40 లక్షలు, అర్వపల్లి రూ. 1.50 లక్షలు, సూర్యపేట టౌన్ రూ. 2.50 లక్షలు, సూర్యాపేట రూరల్ రూ. 2.50 లక్షలు మొత్తం నగదు రూ. 1.05 కోట్లతో పాటు తొండ తిరిమలగిరిలో రూ. 75 వేల నగదు, 10 తులాల బంగారం, 15 కేజీల వెండి పోలీసులు వాహనాల తనిఖీల్లో పట్టుకోవడం జరిగింది.

**మధ్యం సరఫరా నియంత్రణ**

సహజంగా ఒక వ్యక్తి 5, 750 ఎంఎల్ పరిమాణం కలిగిన మద్యం సీసాలు, లేదా 10 ఆఫ్(500) ఎంఎల్ బాటిళ్లు, లేకుంటే 20 క్వార్టర్‌లు వ్యక్తిగతంగా రాకపోకలను కొనసాగించవచ్చు. 90 ఎంఎల్ కలిగిన మద్యం సీసాలైతే 40 సీసాల వరకు రవాణ చేస్తే ఏలాంటి సమస్య ఉండదు. వాటితో పాటు కాటన్ బీర్లను తీసుకెళ్లేందుకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవు, దీనికి సంబంధించి అధికారులు అడిగితే తగిన కారణం చెపాల్సి ఉంది. అంతకు మించి పరిమితి దాటితే సంబంధిత అబ్కారీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవటంతో పాటు మధ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. ఇతర రాష్ట్రాల నుండి ఒక్క సీసాను కూడా తీసుకువచ్చేందు అనుమతి ఉండదనేది ప్రజలు గమనించాలి.

# దేవరకొండలో ఇప్పటివరకు ఆర్,బిలదే గెలుపు

- 1978లో ఎస్టీ రిజర్వేషన్ అయినది
- అప్పటి నుండి 11 సార్లు ఎన్నికలు జరిగాయి....

**నల్గొండ అక్టోబర్ 11 (మనం న్యూస్)** దేవరకొండ శాసనసభ నియోజకవర్గం 1978లో ఎస్టీలకు రిజర్వు కాబడింది అప్పటి నుండి ఇప్పటి వరకు 11 సార్లు సాధారణ ఎన్నికలు జరగక ఒకసారి ఉప ఎన్నిక జరిగింది గడిచిన 45 ఏళ్ల ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా వెలుగొంది నా అందరి పేర్లలో మొదటి అక్షరం ఆర్ లేదా బి తో మొదలైన వారే ఉండడం విశేషం 1978, 83, 1983, 85లలో వరసగా రెండు పర్యాయాలు




రవీంద్ర నాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించడం జరిగింది 1985, 89, 1989 ,94, 1994, 99లలో కమ్యూనిస్టు పార్టీ నుండి బద్దు చౌహాన్ మూడవ హ్యాట్రిక్ తో విజయ ఢంగ మోగించారు 1999, 2002 లో కాంగ్రెస్ పార్టీ నుండి రాగ్య నాయక్ సతీమణి భారతి రాగ్య నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు 2004,09 లో రవీంద్ర నాయక్ రమావత్ కమ్యూనిస్టు పార్టీ నుండి మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు 2009, 14 లో జరిగిన ఎన్నికల్లో బాలు నాయక్ నేనా వత్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలవడం జరిగింది ఆ తర్వాత 2014, 18 కమ్యూనిస్టు పార్టీ నుండి గెలుపొందిన రమావత్ రవీంద్ర కుమార్ 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీలో చేరి రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు ఈ విధంగా ఇప్పటివరకు ఆర్.బి అక్షరాలతో మొదలయ్యే పేర్లు తప్ప మినహా హర్యానాయక్ విజయలక్ష్మి శక్రు నాయక్ వశ్య నాయక్ తదితరులు సమీప పోటీ అభ్యర్థులుగా ఉండి ఎమ్మెల్యేగా నెగ్గలేకపోయారు అది పేరుగలమా లేక మరో కారణమా 2023 ఎన్నికల్లో కూడా ఏ అక్షరంతో మొదలయ్యే వారు నెగ్గుకోస్తారో వేచి చూడాలి మరి.

# కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి, అక్టోబర్ 11 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. భువనగిరి మండల వీరవెల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గ్రామ శాఖ అధ్యక్షురాలు సర్దార్ శోభ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది మహిళలతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగింది అదేవిధంగా చందుపట్ల, ముత్యాలపల్లి, పెంచికలపాడు గ్రామాలలోని వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యకర్తల




విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి పార్టీని మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరడం జరిగింది. జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి దొరికిన ఆణిముత్యం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మన అందరి పైన ఉందని, నేటి నుండి ఎలక్షన్స్ ముగిసే వరకు ప్రతి కార్యకర్త సైనికుడై పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు



జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ఓం ప్రకాష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జడ్పిటిసి బీరు మల్లయ్య, రైతు సమన్వయ సమితి నాయకులు మల్లయ్య, ఏనుగు సంజీవ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనడం జరిగింది.

## అత్యాశకు పోయి మోసపోవద్దు:ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

మూటను పిర్యాధు రాలికి అందజేశారు. వాటినివిప్పి చూడగా నకిలీ బంగారం, పూసల దండలు కనిపించడంతో మోసపోయనని తెసుకుంది. అక్కడి నుండి పరారీలో ఉన్న నిందితులు బుధవారం డీఎస్పీ నాగభూషణం పర్యవేక్షణలో సిఐ రాజశేఖర్ ఆదేశానుసారం పట్టణ ఎస్సై యాకూబ్ ఉదయం రోజువారి తనిఖీలలో భాగంగా వీరు పట్టుబడినట్లు తెలిపారు. కేసు చేధించిన అధికారులను ఎస్పీ అభినందించారు.

## కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ సమర్ధవంతంగా పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. వర్షపాతం తక్కువ ఉన్న ప్రాంతాల్లో ప్రాంతాల్లో రైతులకు ఈ పథకం చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2500 కిలోమీటర్ల మేర నేషనల్ హైవే లను పూర్తి చేసామన్నారు. ఇంకా రెండు వేల కిలోమీటర్ల నేషనల్ హైవేపనులు దేశవ్యాప్తంగా నడుస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా సహా సహకారాలందించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పనితీరు ఏమి బాగాలేదని, ఇచ్చిన హామీలను కేసీఆర్ విస్మరించారన్నారు. దేశంలోనే తెలంగాణలోనే అత్యధికంగా ఆత్మహత్యలు రైతులు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ ఏ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ అని రెండుసార్లు కేసీఆర్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్న కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. బి ఆర్ఎస్,కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మూడు ఒకటే అన్నారు. జూబ్లీహిల్స్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హైదరాబాద్లో దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ ప్రధానమంత్రి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బాసరలో త్రిబుల్ ఐటీ విద్యార్థులు రోడ్లమీదకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2014, 2018 సంవత్సరాలలో కెసిఆర్ మేనిఫెస్టో ప్రకారం ఇంతవరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని కెసిఆర్ మళ్ళీ మేనిఫెస్టో ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదాగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, గోలి మధుసూదన్ రెడ్డి, వీరేల్లు చంద్రశేఖర్ నాగం వర్షిత్ రెడ్డి, కె కన్మంత్ రెడ్డి, బండారు ప్రసాద్, నాయకులు పాలకూర రవి గౌడ్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 11 (మనం న్యూస్):** క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం ఆత్మకూర్ ఎం. మండలం తహశీలుదారు కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల వివరాలను పరిశీలించి పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కాప్రాయిపల్లి వద్ద స్టాటిస్టికల్ సర్వైవల్ టీము పనితీరును తనిఖీ చేశారు. రాయపల్లి గ్రామంలో 278 పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీలుదారు ఆండాళు, ఎండిఓ యాదగిరి, అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

## రామ్మూర్తి యాదవ్ గారి నాలుగో వర్ధంతి

**నిడమనూరు (మనం న్యూస్):** నిడమనూరు మండలం, వేంపాడు స్టేజి వద్ద దివంగత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ గారి నాలుగో వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై దివంగత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్, నోముల నర్సింహయ్య యాదవ్ గార్ల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు.

## బాలికల విద్యా, రక్షణ, ప్రగతి సాధికారతకు అందరూ కృషి చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీ దేవి

**భువనగిరి, అక్టోబర్ 11 (మనం న్యూస్):** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికా హక్కులు, రక్షణ, బాల్య వివాహల నిషేధం, బాలికల హక్కులపై కల్పించిన జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పథకము, బాలికా రక్షణ మొదలగు అంశాల పైన న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతీ దేవి, కార్యదర్శి మరియు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల యొక్క విద్య మరియు వారి రక్షణ , ప్రగతి సాధికారతకు అందరూ కృషి చేయాలని, బాల్యవివాహాలను అరికట్టాలని, బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకూడదని తెలిపి, పోక్సో చట్టాలు, శిక్షలు విశదీకరించి, బాలికలచే బాల్య వివాహల నిషేదిస్థామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె. మురళీమోహన్ మాట్లాడుతూ బాలిక హక్కులను కాపాడడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ఏదేని సమస్య ఉన్నట్లయితే న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని, బాలికలు వారికి రక్షణ అవసరమైనప్పుడు పోలీసు వారిని మరియు చైల్డ్ లైన్ వారిని టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సత్వర రక్షణ పొందాలని తెలియజేశారు.

## బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాడాలి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 11 మనం న్యూస్‌:** బహుజనులు రాజ్యాధికారం కోసం పోరడాలని, అందుకు బహుజనులంతా ఏకంకవాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుడిగె మల్లేష్, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్, 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యలయంలో పట్టణంలోని 18వ వార్డు బలరాం తండాకు చెందిన కొందరు కార్యకర్తలు బిఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వట్టె రేణుక మాట్లాడుతూ...... బహుజన బిడ్డగా పుట్టిన నేను ఎంతో దైర్యంగా బహుజనవాదాన్ని వినిపిస్తున్నాని, ఎవరికి భయపడాల్సిన పనిలేదని అన్నారు. బలరాం తండా ఎల్ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో వచ్చిన కార్యకర్తలకు పార్టీ కండువ కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు సాంబశిగౌడ్, బీమయ్య గౌడ్, చడపంగు రవికూమార్, దాసరి శ్రీనివాస్, మైనార్టీ నాయకులు చాంద్ పాషాలు వట్టె రేణుకను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళనాయకురాళ్లు వెంపటి నాగమణి, సరిత, రమణ, నాయకులు వెంకన్న, స్టాలిన్ అంబేద్కర్, వెంకటేశ్, గట్టు గోపి, గౌతమ్ నాయక్, గోపి, శ్రీరామ్, నెహ్రు, సైదా, విజయ్, మహేష్, రాహుల్, చారి, గణేష్, తదితరులు పాల్గోన్నారు.

## సుపర్ హిట్ సినిమా బ్రో ప్రసారం




**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 11 మనం న్యూస్‌:** సుపర్ హిట్ సినిమా పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్‌లు కలిసి నటించిన చిత్రం బ్రో ది అవతార్ ఈ నెల 15 ఆదివారం రోజున రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతో ఆదరించే జీ తెలుగులో ప్రపంచ వ్యాప్తంగా సాయంత్రం 6 గం.లకు ప్రసారం కానున్నట్లు జీ తెలుగు యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు అక్టోబర్ 10న మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో 54 అడుగుల భారీ కటౌట్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ చిత్రం కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా థియోటర్లలో విడుదలైన బ్రో, ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్ టాక్‌ను సొంతంచేసుకున్న సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రం పవన్ కళ్యాణ్ ప్యాక్డ్ యాక్టింగ్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ వసుళ్లను కొల్లగొట్టింది. అలాంటి చిత్రం బుల్లి తెరలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతుందన్నారు. ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్, ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మనందం, రాజా చెంబోల్, రోహిణి, తనికెళ్లబరణి, కీలక పాత్ర పోషించారు.

## సీఎం కేసీఆర్‌తోనే ప్రగతి సాధ్యం: బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాములు గౌడ్



**చింతపల్లి అక్టోబర్ 11(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ తోనే ప్రగతి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల రాములు గౌడ్ అన్నారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ప్రగతిభవన్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ప్రముఖులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు దేవరకొండ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేయడం అమోఘమన్నారు. కలిసిన వారిలో పడకంటి మల్లేశ్, దుర్గయ్య, నేనా వత సుమన్ నాయక్ పాల్గొన్నారు.

## బ్యాంక్ లావాదేవిలను నిరంతరం పర్యవేక్షించాలిః కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**సూర్యాపేట అక్టోబర్ 11 మనం ప్రతినిధిః** ఎన్నికల కోడ్‌లో భాగంగా అన్ని బ్యాంకులలో రూ. 5 లక్షల కంటే ఎక్కువ నగదును విత్‌డ్రా చేసే లావాదేవిలపై నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కాన్ఫిరెన్స్ హాలులో ఇంటిల్జెన్సీ కమిటీ సమావేశాన్ని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లాలోని అన్ని టీమ్‌లు సమర్ధవంతంగా పని చేయాలని, రోజువారిగా నివేదికలను అందించాలని, అక్రమ మధ్యం, నగదుపై గట్టి నిఘాను పెట్టాలని, తనిఖీలలో పట్టుబడిన నగదు జమ సత్వరమే ఖాతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టులలో నిఘాను పెంచి ప్రతి వాహానాన్ని తనికీ చేయాలని, గ్రీన్ కమిటీకి పట్టుబడిన నగదును అన్ని ఆధారాలతో అందజేయాలని, రూ. 50 లక్షలు దొరికితే తక్షణమే సీజ్ చేయాలని ఆదేశించారు. నల్లబెల్లం, నాటు సార, మధ్యంపై గట్టి నిఘాను ఉంచాలని, దీనిలో భాగంగా పట్టుబడిన వాహానాలను సీజ్ చేయాలన్నారు. అనంతరం ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు 2024 కు సంబంధించి సూర్యాపేట జిల్లా నేరేడు చర్లకు చెందిన పులిశెట్టి మనీష్ సైన్స్, టెక్నాలజీ విభాగంలో చేసుకున్న ధరఖాస్తును పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులను తల్లిదండ్రులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ప్రియాంక, ఎఎస్పీ నాగేశ్వరావు, ఏజివం జ్యోతి, చెస్ట్ బ్యాంక్ మేనేజర్ దినేష్‌కూమార్, ఎక్సైజ్ అధికారి అనిత, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, డిటిఓ రవి, డిసిఓ శ్రీధర్, సిటిఓ యాదగిరి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఒకే రోజు 19 కుల సంఘాలకు శంకుస్థాపన విడ్డూరంః పటేల్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 11 మనం న్యూస్‌:** ఒకే రోజు 19 కుల సంఘాలకు హడావుడిగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 9 సంవత్సరాలు నిద్రావస్థలో ఉన్న మంత్రి నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపన చేయడం శోచానీయం అని, మంత్రి ఓటమి భయానికిది పరాకాష్టఅని అన్నారు. బిసి బంధు, దళిత బంధు, రెండుపడకల ఇండ్లు, గృహలక్ష్మీ, సిఎం రిలీఫ్ ఫండ్‌లు వంటివన్ని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి, 30 శాతం కమీషన్ మూటజెప్పిన వారికేనని, నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి చూపుతున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలపై ఎంక్వయిరీ



సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

చేస్తామన్నారు. సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన పార్టీ గెలుపుకు సహకరిస్తామన్నారు. గ్రామాలలోకి ఓట్ల కోసం వచ్చే అవినీతి బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని తెలంగాణ ఉద్యమకారులకు, పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## జిల్లాలో పటిష్టంగా అమలవుతున్న ఎన్నికల నిబంధనలు

**భువనగిరి, అక్టోబర్ 11 (మనం న్యూస్):** జిల్లాలో ఎన్నికల నిబంధనలను పఠిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ ననుసరించి జిల్లాలో పబ్లిక్ స్థలాలలో 3025 వాల్ పెయింటింగ్స్, 5440 పోస్టర్స్, 5399 బ్యానర్స్, ఇతర చోట్ల 4504, అలాగే ప్రయివేటు స్థలాలకు సంబంధించి 1834 వాల్ పెయింటింగ్స్, 1776 పోస్టర్స్, 994 బ్యానర్స్ , ఇతర చోట్ల 649 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. బుధవారం 10 వేల రూపాయల విలువ గల మద్యం తయారీకి నిల్వ చేసిన 100 లీటర్ల అక్రమ బెల్లం పానకం, లైసెన్సు లేకుండా అమ్ముతున్న 67 వేల 500 రూపాయల విలువ గల 900 లీటర్ల కల్లు, అక్రమంగా



అమ్ముతున్న 44 వేల 395 రూపాయల విలువ గల 71 లీటర్ల మద్యం స్వాధీన పరచుకోవడం జరిగిందని, 22 మందిని బైండోవర్ చేశామని, అందులో ఒకరు ఉల్లంఘనకు పాల్పడినందున 30 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

## అంతర్జాతీ బాలికల దినోత్సవం

**సూర్యాపేట అక్టోబర్ 11 మనం ప్రతినిధిః** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు, సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఐలాపురం నందున్న గిరిజన గురుకుల పాఠశాలలో బుధవారం బాలికల విద్యాభివద్ధి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికూమార్ పాల్గోని మాట్లాడారు. దేశాభివద్ధికి బాలికల చదువు నిజమైన అభివద్ధి అని పేర్కోన్నారు. అదేవిధంగా బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంపై అవశ్యకతను, బాలికల చట్టాలు పిసిపిఎన్‌డిటి, జెజెఎసిటి యాక్ట్ 2012, చెల్డ్ మ్యారెజీ యాక్ట్ 2006 వాటి అవశ్యకతను వివరించారు. జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ రమనారావు, సభ్యులు రామిరెడ్డి, బిక్షం, లింగమ్మ, వెంకటలక్ష్మి, కిరణ్మయి, తదితరులు పాల్గోన్నారు.

## బీజేపీ గెలుపుకు కృషి..!

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభ కరం ధ్లాజే



**మిర్యాలగూడ అక్టోబర్ 11 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ నియోజకవర్గంలో బీజేపీ గెలుపుకు పార్టీ శ్రేణులు సమిష్టి కృషి చేయాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మినిస్టర్, చిక్ మంగుళూరు ఎంపీ, జిల్లా ఎన్నికల పరిశీలకులు శోభ కరం ధ్లాజే అన్నారు. బుధవారం సాయంత్రం పార్టీ నియోజకవర్గ మీటింగ్ లో ఆమె మాట్లాడారు. మిర్యాలగూడలో పార్టీ పటిష్ఠంగా ఉన్నట్లు దృష్టికి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికలకు టికెట్ ఇచ్చే విషయం కేంద్ర కమిటీ నిర్ణయిస్తదన్నారు. టికెట్ ఎవరికి ఇచ్చిన వారి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వ పాలన తీరే బీజేపీ గెలుపుకు బాటలు వేయనున్నాయన్నరు. మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ సంఘటన మంత్రి మధుకరణ్, రాష్ట్ర పార్టీ వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, నల్గొండ జిల్లా ఇంచార్జి ప్రదీప్, జిల్లా ప్రెసిడెంట్ కంకణాల శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, ప్రభారీ గోగి రెడ్డి లచ్చి రెడ్డి, జిల్లా నేతలు ఎడ్ల రమేష్, పురుషోత్తం రెడ్డి, కొండేటి సరిత, సీతారాంరెడ్డి, దొండపాటి వెంకటరెడ్డి, పులి విద్యాసాగర్, సాంబమూర్తి, జానకిరాంరెడ్డి, కొండల్, అశోక్ రెడ్డి, చిల్లంచర్ల అభి, పెదమామ్ భరత్, వెంకన్న ఉన్నారు.

## మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంసీపీఐయు నుండి వస్కుల గోపి

**మాడుగుల పల్లి అక్టోబర్ 11 (మనం ప్రతినిధి)** హుజన లెఫ్ట్ ఫ్రంట్ BLFభాగస్వామ్య పక్షాలు బల పరిచిన మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గానికి MCPI(U)అభ్యర్థిగా వస్కుల గోపీ ప్రకటించడం జరిగి ంది. ఈ సందర్భంగా వస్కుల గోపీ మాట్లాడుతూ ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ సర్కారు ప్రజల ఆశలన్నీ హరి అసలు చేసిందన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు జరప లేదన్నారు వ్యవసాయ సంక్షోభం పెరిగి రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారని మూతపడిన పరిశ్రమలు తెరిపిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం అవి తెరిపించకపోగా ఉన్న పరిశ్రమలు అనేక మూతపడిన అన్నారు దళితులకు గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం భూమి పంచ లేదన్నారు రైతుల దగ్గర నుండి భూములను బలవంతంగా ప్రభుత్వం ఆక్కుంటుందన్నారు ఏజీ టు పీజీ విద్య డబల్ బెడ్ రూములు ఇంటికో ఉద్యోగం కలగానే మిగిలింది అన్నారు కాంటాక్ట్ వర్కర్ల క్రమబద్ధీకరణ కూడా అమలు నోచుకోలేదన్నారు అపారమైన అవకాశాలున్న అభివృద్ధి పాలాలు ప్రజలకు దక్కకపోవడానికి కేంద్ర రాష్ట్రాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే కారణం అన్నారు వరికుప్పల వెంకన్న MCPI(U)రాష్ట్ర కార్యద ర్శి వర్గ సభ్యులు SK నజీర్ జిల్లా కార్యదర్శి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి సాధించడం కోసం BLF ఫ్రంట్ పని చేస్తుం దన్నారు పూలే అంబేద్కర్ కారల్ మార్క్స ఆలోచన విధానం జోడించి రాష్ట్రంలో ప్రజల ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక సమానత్వం సాధించడం కోసం MCPI(U)BLF కలిసి పోరాటం చేస్తుందన్నారు బిఎల్‌ఎఫ్ అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలలో సవరించి రూల్స్ రూపొందించి అమలు చేయడం బిసి సబ్ ప్లాన్ మైనార్టీ సబ్ ప్లాన్ చట్టాలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు దళితులు నిమ్మన్న కులాల ప్రజల అత్యధికంగా ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత చట్టం తేవడం పెన్షన్లు ఉపాధి హామీ కార్యకర్తలకు హెల్త్ కార్డు ఇస్తుందన్నారు బిఎల్‌ఎఫ్ బలపరిచిన హుజూర్ నగర్ MCPIU అభ్యర్థిగా వస్కుల గోపీ సగెలిపించాలని ప్రజలని కోరుతున్నారు. ఈ సందర్భంగా వస్కుల గోపీ గారికి కందుకూరి నవీన్, పుట్టల మధు, రాము వెంకటమ్మ, కృష్ణవేణి సైదమ్మ, లచ్చువమ్మా, కొండల్, జనార్దన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఈ జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం

**అధిష్టానం టికెట్ ఎవరికీ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటాం... భువనగిరి ప్రజల కోసమే తిరిగి వచ్చా...**

**- రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ, అక్టోబర్ 11 (మనం న్యూస్):** ఈ జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం అని, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ అధిష్టానం ఎవరికీ ఇచ్చిన గెలిపించుకుంటామని రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, కుటుంబం పాలన నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజలను రక్షించేందుకు త్వరలోనే వస్తుందని, భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేసిందని, నేటికీ ఎంతో మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆయన అన్నారు. తాను పదవుల కోసం ఆశపడి వెళ్లలేదని ఆవేదనతో మాత్రమే వెళ్లానని తిరిగి ప్రజల కోసమే వచ్చానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 పథకాల గ్యారంటీ కార్డును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని వాటితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, కుంభం విద్యాసాగర్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, నీలం లలిత, పసల జ్యోతి, కుందరపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, గూడూరు వెంకటరెడ్డి, బెలిధే నాగేశ్వర్, బత్తిని సహదేవ్ రేఖల ప్రభాకర్, పబ్బు సురేందర్ రాచకొండ బచ్చయ్య, బద్దం సంజీవరెడ్డి, గరిసే రవి, ఎస్.కె రసూల్, పల్సం సతీష్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, గాడిపల్లి యాదయ్య, శనిగారపు పాండు, బత్తిని సైదులు, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రాంమ్మూర్తి యాదవ్ చిత్ర పటానికి నివాళి అర్పించిన మన్నెం రంజిత్ యాదవ్



**నాగార్జునసాగర్ నియోజకవర్గం (మనం న్యూస్):** నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీ"శే.గుండెబోయిన రాంమ్మూర్తి యాదవ్ గారి 4వ వర్ధంతి సందర్భంగా వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి ఆయనతో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ గారు వారితోపాటు ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్, కీ.శే..మాజీ శాసన సభ్యులు గుండెబోయిన రాంమ్మూర్తి యాదవ్ గారి కుమారులు గుండెబోయిన కోటేష్ యాదవ్, గుండెబోయిన నగేష్ యాదవ్, కుంటిగొర్ల రాజశేఖర్, బుడిగ శ్రీను, గుండెబోయిన కోటేష్, సురేష్, మల్లె వెంకన్న, బయ్య వెంకన్న, నాగయ్య మరియు కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి



**కోదాడ,అక్టోబర్ 11మనం న్యూస్:** కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు చింతా కవిత రాదారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సాధారణ సమావేశం. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో కోదాడ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు సమన్వయంగా పని చేయాలని గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న పనులను వెంటనేపూర్తి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు ఎక్కడా అలసత్వం వహించరాదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ప్రతినిధులు,అధికారులు వారధిగా వ్యవహరించి ప్రజలకు చేరువ చేయాలని ప్రభుత్వ లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి,ఎంపీడీఓ విజయ శ్రీ,ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల పార్థివా దేహాలకు పూలమాలతో నివాళులర్పించిన నాంపల్లి జెడ్పీటీసి ఏవిరెడ్డి



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన కన్నబోయిన రాములు, చల్లవాని కుంట గ్రామానికి చెందిన గోగు రాములు బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న లినాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డి మృతుల పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అలాగే ఇరువురి మృతుల కుటుంబ సభ్యులకు చెరో రూ .10వేలు అందజేశారు. అనంతరం పరమార్శించి, మనోధైర్యం కల్పించారు. వారి వెంట మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్ గారు మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే జానీ గారు పెద్దాపురం సర్పంచ్ జల్లెల యాదమ్మ సైదులు చల్లవని కుంట సర్పంచ్ సత్యనారాయణ పెద్దాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు నాంపల్లి నాగరాజు వార్డ్ మెంబర్లు సుదరబోయిన శ్రీశైలం సుదరబోయిన మల్లయ్య సీనియర్ నాయకులు గెలవాల్ రెడ్డి, ధనుంజయ చారి వీరమల్ల శేఖర్ గౌడ్, పర్వతాలు జల్లెల లింగయ్య, నాంపల్లి కిరణ్ కడారి యాదయ్య, జల్లెల యాదయ్య ఎడ్ల చిన్న రాములు కడారి రమేష్ శంకర్ కన్నెబోయిన బాలగిరి , రాములు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బయ్యని రాజు



**మనం మోత్కూర్ :** బిజెపి పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం లో ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా బయ్యని రాజు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో పదే పదే తెలంగాణ ఏర్పాటును, అస్థిత్వాన్ని కించపపరచడం తెలంగాణకు ఇవ్వా ల్సిన నిదులు ఇవ్వకపోవడం,కనీసం నవోదయ విద్యాలయాలను ,మెడికల్ కాలేజీ లను ఒక్కటి కూడా కేటాయించకపోవడం.ఇటీవల జరిగిన సమావేశాలలో గుజరాతీయుల దయాదాక్షిణ్యాల మీద తెలంగాణ బతుకుతుంది అనే విధంగా మాట్లాడటం ఎల్లప్పుడూ ప్రజల మధ్య వైషమ్యా లను పెంచడమే తప్ప తెలంగాణ అభివృద్ధి గురించి ఆలోచించకపోవడం ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల అనుసరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా తాను బీజేపీ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు అన్ని కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజానీకాన్ని కంటికి రెప్పలా కాపాడున్న కెసిఆర్ గారి నాయకత్వానికి , తెలంగాణ కు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అన్ని వర్గాలవారికి అందిస్తున్న సంక్షేమ పథకాల కు ఆకర్షితులయి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు వీరితో పాటు వైస్ ప్రెసిడెంట్ నిలిగొండ సైదులు,బూత్ కమిటీ అధ్యక్షులు పంజాల శ్రీను , మామిడాల యాకేశ్, ,కొప్పుల మధుసూదన్ రెడ్డి, మాశెట్టి ప్రవీణ్, యువ మోర్చా టౌన్ వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శి లు నరుకుడుబిందెల అరవింద్, సోమలింగా చారీ, పెండ్యాల మధు నాయకులు నిలిగొండ కృష్ణ, చిలుకమర్రి బాబు చారి తదితరులు చేరారు కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ సావిత్రి మేఘారెడ్డి,కొణతం యాకుబ్ రెడ్డి ,పొన్నెబోయిన రమేష్ ,డా ,,లక్షినర్సింహ రెడ్డి ,బయ్యని పిచ్చయ్య , బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి , మర్రి అనిల్ కుమార్ , నల్ల ప్రభాకర్, కందుల విక్రాంత్ ,కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, బోడ శ్రీను ,చొల్లేటి నరేష్, కుటిమిళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంతమంది ఎదురొచ్చినా రాజన్నదే గెలుపు

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య**



**మనం న్యూస్ నాంపల్లి:** ఈరోజు నాంపల్లి మండలం విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ నుంచి రేపు రాబోయే ఎలక్షన్లలో ప్రియతమ నాయకుడు మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీ చేయడం జరుగుతుంది అందులో ఎలాంటి సందేహం లేదు కాబట్టి మన నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా రాజగోపాల్ రెడ్డి ని అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఇందులో ఎలాంటి అనుమానాలకు లోబడకుండా పాటుపడకుండా కార్యకర్తలు నాయకులు అందరూ రేపు రాబోయే ఎలక్షన్ల అభివృద్ధి ధ్యేయంగా మన ముందుకు రాబోతున్న రాజగోపాల్ రెడ్డిని అందరూ సపోర్ట్ చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేయడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి



**భువనగిరి, అక్టోబర్ 11 (మనం న్యూస్):** పట్టణంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు సోము వీరరాజు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు ఎన్నికల దృష్ట్యా భువనగిరి మునిసిపాలిటీ కౌన్సిలర్లు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులతో సమావేశమై ఓటర్ లిస్టును పరిశీలించడం జరిగింది. అదేవిధంగా బూత్ స్థాయిలో ఉన్న ప్రముఖుల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. ఈ విధంగా అందరూ ఏకబద్ధమై పనిచేయాలని దిశా నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా నర్సింగ్ రావు, రాఘువుల నరేందర్, పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంగలి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పంచద్దుల బలరాం, ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ రత్తపురం బలరాం, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎం డి మహమూద్, నరసింహచారి, రాష్ట్ర బీసీ నాయకులు రత్తపురం శ్రీశైలం, ఆకుతోట రామకృష్ణ చారి, కోటి రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**భువనగిరి, అక్టోబర్ 11(మనం న్యూస్):** భువనగిరిలో జరిగిన అభివృద్ధి వల్లనే మేము శేఖరన్న వెంటే నడుస్తాం అంటూ వీరవెల్లి గ్రామ మహిళలు మరియు ముస్త్యాల పల్లి, తుక్కాపురం గ్రామస్థులు బుధవారం భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భువనగిరి మండలం వీరవెల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలితో పాటు 50 మంది మహిళలు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారితో పాటు మండలంలోని ముస్త్యాల పల్లి, తుక్కాపురం గ్రామాల నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. భువనగిరి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధిని చూసే ఫైళ్ల శేఖరన్న తోనే మా అడుగులు అని నిర్ణయించుకున్నాం అని వీరవెల్లి గ్రామ మహిళలు కాదంతొక్కారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య
- బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 11 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు విశ్వాసం పెరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్టలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులను కార్యకర్తలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సారధ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ప్రజలు కాంగ్రెస్ వైపున ఉన్నారని బీర్ల ఐలయ్య అన్నారు. నియోజకవర్గంలోని బొమ్మలరామరం మండలం లోని నాగినేనిపల్లి,రాజపేట మండలం బొందుగుల గ్రామం నుండి,మోటకొండూరు పట్టణం వడ్డెర సంఘం సభ్యులు,మోటకొండూరు మండలం అరె గూడెం గ్రామం నుండి సుమారు 350 మంది బిఆరెస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆలేరు లో బీర్ల ఐలయ్య ని ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని పాతర వేయండి

– రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



**వలిగొండ, అక్టోబర్ 11 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం వలిగొండ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధిష్టానం భువనగిరి నియోజకవర్గం టికెట్ ఎవరికి ఇచ్చిన గెలిపించుకుంటామని అన్నారు. అంతే కాకుండా ఒక బీసీ బిడ్డగా తాను కూడా బరిలో ఉన్నానని అధిష్టానం నిర్ణయం శిరసా వహిస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో భారీ మెజార్టీ సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం గ్యారెంటీ అని ఆయన అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వలిగొండ పట్టణ కేంద్రం కు చెందిన శానూర్ అనే వ్యక్తికి గుండెపోటు రావడంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

– భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 11 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, పోలింగ్ రోజున తప్పనిసరిగా ఓటు వేయాలని, అది మన బాధ్యత అని భువనగిరి మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆలేరు మరియు భువనగిరి స్టాన్ఫోర్డ్ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఎన్నికల స్వీప్ ప్రచార యాక్టివిటీలో భాగంగా నూతనంగా ఓటు నమోదు, ఓటరు యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మన దేశంలో నిర్వహించే ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులని, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు అక్టోబర్ 31 లోగా నమోదు చేసుకొని, నవంబరు 30 న జరిగే శాసనసభా ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో ఓటరు జాబితా అందుబాటులో ఉంచడం జరిగిందని, యువతీ, యువకులు జాబితాలో తమ పేరు చెక్ చేసుకోవాలని, అలాగే ఓటర్స్. ఈసీఐ. గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును నమోదు, చెక్ చేసుకోవచ్చని తెలిపారు. సి వి ఐ జి ఐ ఎల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులను రిపోర్ట్ చేయడం ద్వారా బాధ్యత గల పౌరునిగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు, యాదగిరి గుట్ట కమిషనర్ లు, అడిషనల్ డిఆర్డిఏ, కళాశాల యాజమాన్యం మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్టల్ కంపెనీ CCH 369 BG-2 పత్తిలో అధిక దిగుబడులు సాధించవచ్చు




**మునుగోడు అక్టోబర్ 11(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్ర పరిధిలోని ఉకొండి గ్రామానికి చెందిన జాలా అంజయ్య రైతు పత్తి చేనులో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ కంపెనీ లిమిటెడ్ CCH-369BG-2 వారు బుధవారం రోజున పత్తి చేనులో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టల్ కంపెనీ CCH 369 BG-2 పత్తి గింజలు వాడిన రైతులకు అధిక దిగుబడులు వస్తున్నాయని పత్తి తీయుట సులువుగా ఉంటుందని ఒక్కొక్క చెట్టుకు70నుంచి80 కాయలు కాపు కాస్తున్నాయని గింజలు ఎక్కువగా ఉండి పత్తి బరువు ఎక్కువగా వస్తుందని రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు వివిధ గ్రామాల నుండి రైతులు అవగాహన సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. మునుగోడు మండల డిస్టిబ్యూటర్ రైతు మిత్ర ట్రేడర్స్, యుగంధర్, కంపెనీ టిఎఫ్ఓ నాగార్జున, దోసపాటి రాజు, నాతి ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు లక్షలదిగా తరలిరండి

–నియోజక వర్గ పర్యవేక్షకులు పోలేని యాదయ్య మాదిగ



**మర్రిగూడ, అక్టోబర్ 11(మనం న్యూస్ ):** మర్రిగూడ కేంద్రం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాన్ని జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ అధ్వర్యంలో బుధవారం రోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ కరపత్రం ఆవిష్కరణకు ముఖ్య అతిధులుగా మునుగోడు నియోజకవర్గం పర్యవేక్షకులు పోలేని యాదయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఈనెల 7 తారీఖున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అలంపూర్ పట్టణం కేంద్రంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు కు రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ తో మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్రను జయప్రదం చేయడం కోసం మునుగోడు నియోజకవర్గం లోని ప్రతి మాదిగ ఇంటికి కరపత్రం చేరవేసే విధంగా సంఘీభావ పాదయాత్రను మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించబోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏమర్పిఎస్ మండలం ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ,నాంపల్లి మండలం ఏమర్పిఎస్ ప్రధాన కార్యదర్శి బుషిపాక నరేష్ మాదిగ, ఏమర్పిఎస్ నాయకులు కురంపల్లి అశోక్ మాదిగ,జిల్లా నర్సింహ మాదిగ, చెక్కా రమేష్ మాదిగ,చంటి మాదిగ ,రమేష్ మాదిగ రాజు మాదిగ, శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సాగర్ హైవే పై పోలీసులు తనిఖీలు..1,34,000 నగదు పట్టివేత..

**చింతపల్లి అక్టోబర్ 11(మనం న్యూస్):** హైదరాబాద్ నాగర్జున సాగర్ హైవేపై పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ ఉంటే సీజ్ చేసి సంబంధిత ఎన్నికల అధికారికి అప్పచెప్పుతున్నట్లు చింతపల్లి ఎస్సై డి. సతీష్ రెడ్డి తెలిపారు. ఈరోజు బుధవారం హైదరాబాద్ నాగార్జునసాగర్ హైవేపై చింతపల్లి వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా షిఫ్ట్ కార్ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలానికి చెందిన చెందిన వ్యక్తి వద్ద 1,34000 రూపాయలు ఉండడంతో సీజ్ చేసి ఎన్నికల అధికారికి అప్పజెప్పినట్లు చింతపల్లి ఎస్సై డి .సతీష్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయం

బీఆర్ఎస్ సోషల్ మీడియా మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లు రమేష్



**మనం మోత్కూర్:** రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించి నియోజకవర్గంలో చరిత్ర తిరగరాయడం ఖాయమని బీఆర్ఎస్ సోషల్ మీడియా మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లు రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, ఎస్సారెస్పీ ద్వారా సాగునీరుగా గోదావరి జలాలు, దళితబంధు, బీసీ బంధు, కళ్యాణలక్ష్మి, గృహ లక్ష్మీ, ఆసరా పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలతో, అభివృద్ధి పనులతో బీఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కిశోర్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉంటుండటంతో ఎమ్మెల్యే పనితీరుపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఒకప్పుడు నియోజకవర్గం ఫ్యాక్షన్ రాజకీయాలకు నిలయంగా ఉండేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితులేవీ లేవని, ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేసి తుంగతుర్తిలో జరిగిన అభివృద్ధిని ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వివరించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధిని చూసే ప్రజలు కిశోర్ కుమార్ ను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజల ఆశీస్సులతో కిశోర్ హ్యాట్రిక్ గెలుపు ఖాయమన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగ అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు




**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్):** మండల కేంద్రంలో ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి నారు. ఆడపిల్లలను ఎదగనిద్దాం చదవనిద్దాం అంటూ నినాదాలు చేస్తూ అంగన్వాడీ టీచర్లు ర్యాలీలు నిర్వహించినారు. కిషోర బాలికలు కు బెలూన్లు ఇచ్చి ఆడపిల్ల పుట్టడం గొప్ప వరం ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి లాంటి వారని తెలియచేశారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రమాదేవి మాట్లాడుతూ గర్భనిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం నేరమని బృణ హత్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఆడపిల్లలు లేనిదే ఈ సృష్టి లేదని ఆడపిల్లల్ని బ్రతకనిద్ధం ఎదగనిడ్డం చదివిద్దాం అని వివరిస్తూ తెలిపారు. కిషోరా బాలికలు శ్రద్ధగా చదువుకోవాలని వారిని ఎవరైనా ఇబ్బందులకు గురిచేసే 1098 100 181 కు కాల్ చేసి విషయాన్ని తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్. వో నాగలక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ నారాయణమ్మ శోభ రమాదేవి మనెమ్మ రేణుక మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు

## డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పనులలో నాణ్యతను పాటించాలి కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 11(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డ్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి. చైర్మన్ మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలి అని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, స్థానిక కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, సాగర్ల గోవర్ధన్, పొన్నం లక్షయ్య, జిట్టా చంద్రకాంత్, జడల చిన్న మల్లయ్య, రుద్రవరం యాదయ్య, ఆవుల ఆనంద్, జగన్, నవీన్, నటరాజు, శంకర్, అఖిల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



**మునుగోడు అక్టోబర్ 11(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రానికి చెందిన జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున నల్గొండ చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు, నియోజకవర్గ టికెట్టు ను ముదిరాజులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. 15.10.2023 ఆదివారం నాడు మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి ఆని పిలుపునిచ్చారు.అత్యధిక శాతం ఉన్న ముదిరాజులను పార్టీలు గుర్తించకపోతే ఓటమి తప్పదు అన్నారు. ముదిరాజులను గుర్తించని పార్టీలకు మద్దతు ఇవ్వబోమని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో. జడ్పిటిసి బీఆర్ఎస్ నేత నారబోయిన రవి ముదిరాజ్. (ముదిరాజ్) సంఘం నాయకులూ మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తా: ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి



**చింతపల్లి అక్టోబర్ 11(మనం న్యూస్):** అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి తెలిపారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ లోని వెంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు బుధవారం ఐసిడిఎస్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# యువత బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుంది

- యువజన విభాగం సైనికుల్లా పనిచేసే బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియామక పత్రాల అందజేత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 11 (మనం న్యూస్)** యువత బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని , బీఆర్ఎస్ పార్టీ నాయకులు యువజన విభాగం నాయకులు పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో గొంగిడి నిలయంలో బీఆర్ఎస్ పార్టీ నూతన విభాగ ఎన్నికైన యువజన విభాగం వారికి నియామక పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సభండ వర్గాలకు సంక్షేమ పథకాలను అందించారని, యువత బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని యువజన విభాగం నాయకులు సైనికుల్లా పనిచేసే యువత ఓట్లను బీఆర్ఎస్ వైపుకు మళ్లించాలని ఆలేరులో ఎమ్మెల్యే గొంగిడి సునీత హ్యాట్రిక్ సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డమీది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను సంఘటితం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందని అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గొంగిడి సునీతను మూడోసారి గెలిపించుకోవడం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

### సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



**మనం మోత్కూర్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మోత్కూరులో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో జరిగిన మోత్కూర్,గుండాల,ఆత్మకూర్(ఎ),అడ్డగూడూర్ మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చేయాలని డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్ భావజాలంతో వున్న బిజెపి దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించి కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ అవసరాల కోసం తప్ప దేశ ప్రజలను కాపాడే దిశగా పని చేయడంలేదని విమర్శించారు.దేశ వ్యాప్తంగా కుల గణన జరుగకుండా, కులాలకు సీట్లు కేటాయించకుండా, మహిళ రిజర్వేషన్లు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకుండా ప్రచార ఆర్భాటం కోసం బిల్లుకు ఆమోదించారు తప్ప అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,గుండాల సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు,అత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం,అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, రాచకొండ రాములమ్మ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ

**నల్గొండ -అక్టోబర్ 11( మనం న్యూస్)** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి వారి సూచన మేరకు నార్కట్పల్లి మండలంలో ఉన్న స్కూలు కళాశాలలో బాల్యవివాహాల నిర్మూలన కోసం నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి పారా లీగల్ వాలంటీర్ ఎండి షబీర్ హుస్సేన్ మండలంలోని ఎస్ పి ఆర్ స్కూల్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ చేతన స్కూల్ మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ గౌడ్ జూనియర్ కాలేజ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు చేత బాల్య వివాహాల నిర్మూల ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించడం జరిగింది ఎక్కడైనా బాల్య వివాహాలు చేయించడం చట్టరీత్యా నేరం అని , బాల్య వివాహం జరిపించిన పెద్దలు హాజరైన వారు కూడా నేరస్తులు అవుతారని వివరించడం జరిగింది బాల్య వివాహాలు జరిగిన ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ టోల్ ఫ్రీ నెంబర్1098 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గుప్తంగా ఉంచబడతాయని పిల్లలకు విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి పారా లీగల్ వాలంటీర్ అద్దంకి శ్రీశైల చారి అరుణ జ్యోతి ఎండి మహమ్మద్ కళాశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు,

## నారాయణ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నల్గొండ -అక్టోబర్ (మనం న్యూస్):** నారాయణ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు చైర్మన్ సైదిరెడ్డి గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలుపుదంగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలంగాణ బతుకమ్మ ముందుగా నారాయణ పాఠశాల వారు ప్రతి సంవత్సరం కూడా పండుగకు ముందుగానే వారు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తారు అన్ని కొనియాడారు.రీజనల్ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆడపడుచుల ఆకుపచ్చని సంబరం పల్లెలకు కొత్త అందని తీసుకొచ్చే పూల వైభవం నవరాత్రులు భక్తితో కొలిచే బతుకమ్మ పండుగ అన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిన్సిపాల్స్ ప్రసాద్,సైదులు, కో ఆర్డినేటర్స్ రవిశంకర్, సింధు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ తరుణ్ రెడ్డి, అధిరెడ్డి వైస్ పిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పై అవగాహన సదస్సు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 11(మనం న్యూస్):** బుధవారం రోజున అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆత్మకూర్ ఎం కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాలు నిర్మూలన చేయాలని, అత్యవసర పరిస్థితులలో విద్యార్థులలో ఎవరికైనా వివాహం కుదిరితే టీచర్లు గానీ, గ్రామ సర్పంచ్ గాని, మహిళా సంఘాలకు గాని, అంగన్వాడీ టీచర్లకు గాని, శిశు సంక్షేమ సంఘం అధికారులకు గాని సమాచారం అందించాలని ప్యార లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నర్సిరెడ్డి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.